ChimataMusic.com
Patha Patala Parnasala

# నీలాల నింగిలో.. మేఘాల తేరులో

చిత్రం: జేబుదొంగ (1975)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

నీలాల నింగిలో.. మేఘాల తేరులో

ఆ పాలపుంతలో.. నీ కౌగిలింతలో

నిలువెల్లా కరిగిపోనా.. నీలోన కలిసిపోనా

నీలాల నింగిలో.. మేఘాల తేరులో

ఆ పాలపుంతలో.. నీ కౌగిలింతలో

నిలువెల్లా కరిగిపోనా.. నీలోన కలిసిపోనా

ChimataMusic.com
Patha Patala Parnasala

నీలాల నింగిలో..

మేఘాల తేరులో..ఓ ఓ ఓ

చరణం 1:

ఆ నింగికి నీలం నీవై.. ఈ నేలకు పచ్చను నేనై

రెండూ కలిసిన అంచులలో.. రేపూ మాపుల సంధ్యలలో

ఎర్రని పెదవుల ముద్దులుగా.. నల్లని కన్నుల సుద్దులుగా

ఎర్రని పెదవుల ముద్దులుగా.. నల్లని కన్నుల సుద్దులుగా

మెల్లగా.. చల్లగా

మెత్తగా.. మత్తుగా.. హత్తుకుపోయి

నిలువెల్లా కరిగిపోనా.. నీలోన కలిసిపోనా

నీలాల నింగిలో.. మేఘాల తేరులో..ఓ ఓ ఓ

<u>చరణం 2:</u>

ఆ హిమగిరి శిఖరం నీవై.. ఈ మమతల మంచును నేనై

ఆశలు కాల్చే వేసవిలో.. తీరని కోర్కెల తాపంలో

శివపార్వతుల సంబరమై.. గంగాయమునల సంగమమై

శివపార్వతుల సంబరమై.. గంగాయమునల సంగమమై

ఉరకల.. పరుగులా

పరువంలోనా.. ప్రణయంలోనా

నిలువెల్లా కరిగిపోనా.. నీలోన కలిసిపోనా

ChimataMusic.com
Patha Patala Parnasala

నీలాల నింగిలో.. మేఘాల తేరులో

ఆ పాలపుంతలో.. నీ కౌగిలింతలో

నిలువెల్లా కరిగిపోనా.. నీలోన కలిసిపోనా

నీలాల నింగిలో.. మేఘాల తేరులో

ఆ హా హా.. ఆ హ హా.. ఓ హో హో.. ఓ హూ హో